
# జాడ తెలిసేనా..
# జోడీ కుదిరేనా..




మన చుట్టూ వందల వేల మనుషులు కనిపిస్తూ ఉంటే పెద్ద ఆశ్చర్యంగా ఉండదు. మహా అయితే ఎత్తు, రంగుల్లో మార్పుగా ఉంటారంతే. కానీ హఠాత్తుగా మనకన్నా భిన్నమైన బుద్ధిజీవి కనిపిస్తే! కాలం, దూరం లాంటి పరిమితులను తను అనాయాసంగా దాటేయగలుగుతుంటే! అలాంటి వ్యక్తులు ఉన్నారన్నది చాలామంది నమ్మకం. శాస్త్రవేత్తలు కూడా అలాంటి అవకాశమే లేదు అని కచ్చితంగా చెప్పలేకపోతున్నారు. అనంతలోకాల్లో ఎక్కడో ఓ చోట... ఉండవచ్చు అని అనుమానిస్తున్నారు. కానీ వాళ్లు మనల్ని చేరుకుంటున్నారా? తరచూ భూమ్మీదకు వస్తున్నారా? మన పూర్వికులతో కలిసిమెలిసి ఉండేవారా? అన్న ఊహలకు మాత్రం అడ్డూ అదుపూ లేకుండా పోయింది. వాళ్లు మనకు మిత్రులా, రాబోయే కాలంలో భూమిని కబళించే ఆక్రమణదారులా లాంటి అనుమానాలకూ కొదవ లేదు. ఇప్పటివరకూ ఈ గ్రహాంతరవాసుల గురించి వినిపించిన నమ్మకాలు, వారి ఉనికి కోసం జరుగుతున్న అన్వేషణలను ఓసారి తలుచుకునే ప్రయత్నమిది.

... కె.సహస్ర